www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -276 శనివారం 21 డిసెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## 30 వరకు అరెస్ట్ చేయవద్దు




**క్వాష్ పిటిషన్‌పై వాదనలు విన్న కోర్టు**
**తదుపరి విచారణ 27కు వాయిదా**

హైదరాబాద్,డిసెంబర్ 20 ప్రజావినికిడి: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తెలంగాణ ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ జరిగింది. ఇరు వైపులా వాదనలు విన్న ధర్మాసనం.. ఈనెల 30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. అయితే ప్రాథమిక దర్యాప్తు ఇప్పటికే పూర్తయినందున మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సుందరం, ప్రభాకర్‌రావు, గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపించారు. అవినీతి నిరోధక చట్టం కింద పెట్టిన సెక్షన్లు ఈ కేసుకు వర్తించవని, ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని కోరారు. **మిగతాది 2లో...**

## భూభారతి బిల్లుకు
# శాసనసభ ఆమోదం

### వాడీవేడి చర్చ అనంతరం సభ తీర్మానం
### ధరణిపై సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్

- **ప్రతి సమస్యా భూమితో ముడిపడి ఉంది**
- **భూమికోసం ఎన్నో పోరాటాలు సాగాయి**
- **ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టేది భూమి**
- **ధరణితో విదేశీ కంపెనీల చేతికి వివరాలు**
- **సభలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**
- **బిఆర్ఎస్ సభ్యుల తీరుపై ఆగ్రహం**





హైదరాబాద్,డిసెంబర్ 20 ప్రజావినికిడి:: తెలంగాణ అసెంబ్లీలో భూభారతి బిల్లు - 2024 ఆమోదం పొందింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిల్లును ప్రవేశపెట్టారు. భూ భారతి బిల్లు ప్రవేశ పెట్టే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బిల్లు ఆమోదం పొందుతుండటంతో ఆనంద భాష్పాలు వస్తున్నాయన్నారు. సభలో భూ భారతి బిల్లు ప్రవేశ పెట్టిన మంత్రి..బిల్లును పాస్ చేయాల్సిందిగా స్పీకర్ ను కోరారు. సభ్యులు ఆమోదిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అనంతరం అసెంబ్లీని స్పీకర్ శనివారానికి వాయిదా వేశారు.
**మిగతాది 2లో...**

## రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హెూం'

### హాజరైన గవర్నర్ వర్మ, సీఎం రేవంత్, మంత్రులు



హైదరాబాద్,డిసెంబర్ 20 ప్రజావినికిడి: శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం సాయంత్రం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఎట్‌హెూం కార్యక్రమం నిర్వహించారు. ఈ తేనీటి విందుకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రముఖులందరినీ రాష్ట్రపతి ముర్ము ఆప్యాయంగా పలకరించారు.

## ధరణి అక్రమాలపై ఫోరెన్సిక్ విచారణ

- తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం
- ధరణి పేరుతో జరిగిన అక్రమాలపై విచారణకు ఆదేశం
- ఫోరెన్సిక్ విచారణ చేస్తున్నట్టు సభలో మంత్రి పొంగులేటి వెల్లడి
- లక్షన్నర కోట్ల విలువైన భూముల గోల్ మాల్
- ధరణిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తాం
- బీఆర్ఎస్ అస్మదీయులకు విచ్చలవిడిగా రిజిస్ట్రేషన్లు



## మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ప్రభుత్వం



- ప్రస్తుతం 3 కోచ్‌లతో నడుస్తోన్న హైదరాబాద్ మెట్రో రైల్
- 6 కోచ్‌లుగా మార్చేందుకు ప్లాన్
- మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన
- ఎల్ అండ్ టీతో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడి

**2లో.**

## ఉభయ సభల్లో కొనసాగిన నిరసనలు

### పార్లమెంట్ నిరవధిక వాయిదా



**ప్రతిపక్ష, అధికార పక్ష సభ్యుల పోటాపోటీ ఆందోళనలు**

న్యూఢిల్లీ డిసెంబర్ 20 ప్రజావినికిడి: అధికార, ప్రతిపక్ష సభ్యుల పోటాపోటీ నిరసనల మధ్య పార్లమెంట్ ఉభయ సభలు శుక్రవారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు అవమానంపై పార్లమెంట్ లో ఏ గేట్ల దగ్గరా ప్రదర్శనలు నిర్వహించరాదన్న లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా ఆదేశాలపైన ప్రతిపక్ష, అధికార పక్ష సభ్యుల నిరసనల నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారం నిరవధికంగా వాయిదా పడింది. **మిగతాది 2లో...**



# భూభారతి బిల్లుకు శాసనసభ ఆమోదం

(మొదటి పేజి తరువాయి)

భూభారతిపై చర్చ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి సమస్య భూమితోనే ముడిపడి ఉందని అన్నారు. తెలంగాణలో ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టేది భూమి. భూమిని కాపాడుకునే ప్రయత్నంలో దొడ్డి కొమరయ్య వంటి వారు ప్రాణాలు కోల్పోయారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి అనేక మంది భూ పోరాటాలు చేశారు. పేదల భూములు కాపాడేందుకు పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేశారు. భూమిలేని పేదలకు ఇందిరాగాంధీ ప్రభుత్వ భూమి ఇచ్చి ఆత్మగౌరవం నిలబెట్టింది. ఆక్రమణలు తొలగించి రైతుల హక్కులు కాపాడేందుకు గత ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తెచ్చాయని అన్నారు. భూభారతిపై వాడీవేడిగా చర్చ సాగింది. బిల్లుపై విపక్ష బిఆర్ఎస్ సభ్యులు చర్చించకుండా ఆందోళనకు దిగారు. బిల్లుపై చర్చించాలని, ఇది రైతులకు సంబంధించినదని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదేపదే సూచించారు. భూముల అన్యాక్రాంతం, లక్షల కోట్ల అవినీతి జరిందని డిప్యూటి సిఎం భట్టి, మంత్రి పొంగులేటి ప్రకటించినా ఎందుకు సిబిఐ విచారణకు ఆదేశించలేదని బిజెపి నేతమహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ క్రమంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు సహనం కోల్పోయి స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల దారుణంగా వ్యవహరించారని అన్నారు. అమర్యాదగా ప్రవర్తించి సభాపతిపైనే పేపర్లు విసిరారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాసనసభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రతిపక్షం వ్యవహార శైలి, ధరణి పోర్టల్, కేసీఆర్, ఫార్ములా-ఈ కార్ రేసుపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన విషయాలు బయటపెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనపై దారుణంగా ప్రవర్తించినా స్పీకర్ గడ్డం ప్రసాద్ మాత్రం సహనాన్ని ప్రదర్శించారని ఆయన అన్నారు. ప్రతిపక్షం అహంభావంతో వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' మాత్రం రైతులను తమ భూములకు దూరం చేసింది. 2010లో ఒడిశా కూడా ఇదే ధరణి విధానాన్ని తీసుకొస్తే.. ఒడిశా ప్రభుత్వం తప్పు చేసిందని ఎన్ఐసీ, కాగ్ సూచించాయి. అనుభవం లేని ఐ అండ్ ఎల్ఎఫ్ఎస్ సంస్థకు అప్పగించొద్దని హెచ్చరించింది. తెలంగాణ ప్రభుత్వం మాత్రం యువరాజుకు అత్యంత సన్నిహితుడైన గాదె శ్రీధర్‌రాజు కంపెనీకి ధరణి పోర్టల్ నిర్వహణను అప్పగించారు. క్రిమినల్ కేసుల్లో ఇరుక్కున్న సంస్థలను ఐఎల్ అండ్ ఎల్ఎఫ్ఎస్ సంస్థ టేకోవర్ చేసుకుంది. అవకతవకలకు పాల్పడిన సంస్థకు ధరణి పోర్టల్ బాధ్యతను అప్పగించారు. ధరణి టెండర్ దక్కగానే ఈ సంస్థ పేరు, యాజమాన్యం మారింది. ఫాల్కన్ హెచ్‌బీ అనే ఫిలిప్పీన్ కంపెనీ, తర్వాత సింగపూర్ కంపెనీ ఇందులోకి వచ్చాయి. 50 లక్షల మంది రైతులు, వారి భూముల వివరాలను ఈ సంస్థ చేతిలో పెట్టారు. ట్యాక్స్ హెవెన్ దేశాల కంపెనీల చేతిలో మన ధరణి పోర్టల్ పెట్టారు. ఫిలిప్పీన్స్, సింగపూర్, కెమెన్ హైలాండ్స్, వర్జీన్ ఐలాండ్ మీదుగా ధరణి పోర్టల్ తిరిగింది. పోర్టల్ నిర్వహణ ఏ కంపెనీ చేతిలోకి వెళ్లినా.. సీఈవోగా గాదె శ్రీధర్‌రాజే ఉన్నారు' అని సీఎం వివరించారు. సీఎం ప్రసంగం తర్వాత భూ భారతి బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. విపక్ష పార్టీ అహంభావంతో అహంకారంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సభా మర్యాదలను ఉల్లంఘించి సభాపతిపైనే దాడి చేస్తామన్న ధోరణిలో చర్చను అడ్డుకోవాలని ప్రయత్నించిందన్నారు. 'రెచ్చగొట్టడం ద్వారా భూ భారతి బిల్లుపై చర్చను పక్కదోవ పట్టించాలని ప్రయత్నించినా.. చాలా ఓర్పుతో సభాపతి వ్యవహరించారు. ఏ మాత్రం సహనం కోల్పోకుండా.. వాళ్లంతట వాళ్లే సహనం చచ్చిపోయి సహకరించాల్సిన పరిస్థితి కల్పించి సభను ముందుకు నడిపించారు. తెలంగాణ రైతాంగానికి ఉపయోగపడే కీలకమైన, ముఖ్యమైన బిల్లుపై చర్చ జరిగే విధంగా కృషి చేసిన సభాపతిని అభినందిస్తున్నా' అని సీఎం తెలిపారు. అద్భుతమంటూ ధరణి పోర్టల్ తీసుకొచ్చారని, ధరణి గురించి గత ప్రభుత్వం ఎన్నో గొప్పలు చెప్పిందని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్ ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారని, కానీ వాస్తవాలు మరోలా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ పోర్టల్‌ను కేసీఆర్ కనిపెట్టలేదని, 2010లోనే ఒడిశా ప్రభుత్వం ఈ-ధరణిని తీసుకొచ్చిందని సీఎం వెల్లడించారు. ఒడిశా తెచ్చిన ధరణిలో లోపాలు ఉన్నాయని కాగ్ చెప్పిందని, కాగ్ తప్పుబట్టిన ధరణిని తెలంగాణలో ఎందుకు పెట్టారని అసెంబ్లీ వేదికగా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ తనకంటే గొప్పోళ్లు లేరని అనుకుంటారని, అందుకే ఆయన అలా ప్రవర్తిస్తారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కేటీఆర్‌కు అత్యంత సన్నిహితులకే ధరణి టెండర్లు కేటాయించారు. సత్యం రామలింగరాజు సంస్థలతో ఉన్న బంధంతోనే ధరణి పోర్టల్ తీసుకొచ్చారు. ధరణి నిర్వహణలో మన రాష్ట్ర పౌరులు ఎవరూ లేరు. కనీసం పక్క రాష్ట్రాలకు చెందిన వారూ లేరు. టీఎస్‌టీఎస్ ఆధ్వర్యంలోనే ధరణి టెండర్లు వేశారు. ఐటీ శాఖ పరిధిలోనే టీఎస్‌టీఎస్ ఉంటుంది. ఆర్థిక నేరాలు చేసిన కంపెనీల ద్వారా డేటాను దేశం దాటించారు. ప్రజలను మోసం చేసి సమాచారాన్ని క్రిమినల్స్‌కు అందించారు. ఈ నేరాలకు ఏం శిక్ష విధించాలో తెలియాలంటే చట్టాలన్నీ చదవాలి. ధరణిలోకి డజన్ల కొద్దీ కంపెనీలు ఎందుకు వచ్చాయి?. మన భూముల సమాచారం మొత్తం విదేశాల్లో ఉంది. రెవెన్యూ శాఖ, సీఎం దగ్గర ఉండాల్సిన సమాచారం విదేశాలకు వెళ్లింది. ఇన్ని అవకతవకలు ఉన్నా అద్భుతమంటూ ఎన్నికల్లో మాట్లాడారు. ఇవన్నీ మేము గత ఎన్నికల ముందే చెప్పాం. ధరణిలో మార్పులు చేయాలంటే ప్రభుత్వ అనుమతి ఉండాలి. నిబంధనలు ఉల్లంఘించి కంపెనీలు ఒప్పందం చేసుకున్నాయి. ధరణి పేరుతో వాళ్ల అరాచకం, దుర్మార్గం చెప్పలేని స్థాయికి చేరింది. అనుమతి లేకుండా వ్యక్తిగత సమాచార సేకరణ నేరం. గాదె శ్రీధర్‌రావు ద్వారా విదేశాలకు సమాచారం పంపించారు. వాళ్లు ఒక్క క్లిక్ కొడితే సమాచారం మొత్తం నాశనమవుతుంది. మన దగ్గర ఉన్న సర్వర్లూ క్రాష్ అవుతాయి. అందుకే విచారణకు ఇవ్వడంపై ఇంతకాలం ఆలోచన చేశాం. విదేశాలకు వెళ్లి వివరాలు ఇవ్వాలని కోరినా సహకరించలేదన్నారు.

# 30 వరకు అరెస్ట్ చేయవద్దు

(మొదటి పేజి తరువాయి)

'అవినీతి నిరోధక చట్టం కింద పెట్టిన సెక్షన్లు ఈ కేసుకు వర్తించవు. ముఖ్యంగా 13(1)(జీ) సెక్షన్ ఈ కేసుకు వర్తించదు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని అనేందుకు ఆధారాలు లేవు. ప్రొసీజర్ పాటించలేదనడం సరైంది కాదు. 14 నెలల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రాథమిక విచారణ కూడా లేకుండా కేసు పెట్టారు. కేవలం రాజకీయ కక్షసాధింపు కోసమే కేటీఆర్‌పై కేసు పెట్టారు. ఈ కేసులో ఎన్నో తప్పులు కనిపిస్తున్నాయి. కార్ రేస్ నిర్వహణకు 2022 అక్టోబరు 25న ఒప్పందం జరిగింది. సీజన్ 10 నిర్వహణకు స్పాన్సర్ వెనక్కి తగ్గారు. రేస్ నిర్వహణలో ఇబ్బందుల నివారణకే ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఇబ్బందులు రాకూడదనే

హెచ్‌ఎండీఏ చెల్లింపులు చేసిందని వాదించారు. సీజన్-9 వల్ల దాదాపు రూ.700 కోట్ల లాభం వచ్చింది. ఆర్థికశాఖ అనుమతి లేదని ఏసీబీ అధికారులు అంటున్నారు. కార్ రేసింగ్ ఒప్పందాన్ని కొత్త ప్రభుత్వం ఉల్లంఘించింది. కొత్త ప్రభుత్వం డబ్బు చెల్లించకపోవడంతో ఒప్పందం రద్దయింది. ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యానికి కారణాలు చెప్పలేదు. సుప్రీం తీర్పుల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యం తగదు. ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు ప్రాథమిక విచారణ అవసరమని సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయి. సుప్రీంకోర్టు తీర్పులను ఏసీబీ అధికారులు పట్టించుకోలేదు. ప్రజాప్రతినిధిపై కేసుకు ముందు ప్రాథమిక విచారణ చేయాలి. 18న ఫిర్యాదు అందగానే.. 19న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేటీఆర్ స్పెక్యులేషన్ చేసినట్లు ఎక్కడా పేర్కొనలేదు. అవినీతి ఎక్కడ జరిగిందో చెప్పలేదు. కానీ, అవినీతి నిరోధక చట్టం కింద కేసు పెట్టారు' అని కేటీఆర్ తరఫు న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. 'ఎఫ్ఐఆర్ నమోదు ప్రాథమిక అంశం మాత్రమే. అందులో పేర్కొన్న అంశాలే అంతిమం కాదు. దర్యాప్తులో తేలే విషయాల ఆధారంగా సెక్షన్లు చేరుస్తారు. రెండు నెలల క్రితమే కేసు నమోదుకు నిర్ణయించారు. కేసు నమోదు కోసం గవర్నర్ నిర్ణయానికి పంపారు. గవర్నర్ ఆమోదించాకే కేసు నమోదు చేశారు. ఫార్ములా సంస్థకు డబ్బు విదేశీ కరెన్సీలో చెల్లించారు. దీంతో హెచ్‌ఎండీఏపై అధిక భారం పడింది. విదేశీ కరెన్సీలో చెల్లింపు కోసం ఆర్‌బీఐ అనుమతి తీసుకోలేదు. ఆర్థికశాఖ అనుమతి కూడా లేదు' అని ఏజీ వివరించారు. గవర్నర్ అనుమతి కాపీని కోర్టు అడగడంతో ఏజీ అందజేశారు. చెల్లింపుల్లో కేటీఆర్ పాత్ర ఏంటని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. కేటీఆర్ పాత్ర ఏంటో దర్యాప్తులో తెలుతుందని ఏజీ తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు అనేది దర్యాప్తు కోసమేనని వివరించారు. కేసు పూర్తి వివరాలు అభియోగపత్రంలో ఉంటాయని, రూ.56 కోట్లకు పైగా చెల్లింపుల్లో నిబంధన ఉల్లంఘన జరిగిందని ఏజీ కోర్టు దృష్టికి తెచ్చారు. ఫార్ములా ఈ-కార్ రేస్‌లో కేటీఆర్‌పై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసును కొట్టివేయాలని మాజీ మంత్రి పిటిషన్ వేశారు.

# బిఆర్ఎస్‌ది కచరా గవర్నమెంట్

## ధరణిని వారి కుటుంబం కోసం తెచ్చారు

## భూములపై ఆడిటింగ్ చేయాలన్న పట్టించుకోలే

## అసెంబ్లీలో బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ అక్బరుద్దీన్

హైదరాబాద్,డిసెంబర్ 20 ప్రజావినికిడి:



ధరణి ఓ కుటుంబం కోసం తెచ్చిందని, దాంతో ప్రజలు ఎలాంటి లబ్ధి పొందలేదని ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా ఈ-రేసు అంశంపై చర్చకు భారాస సభ్యులు పట్టుబట్టడంతో పాటు స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లేందుకు యత్నించడంతో సభలో కాసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. భారాస సభ్యుల తీరును ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తప్పుబట్టారు. ఈ రోజు సభలో జరిగింది పదేళ్ల భారాస పాలనను తెలియజేస్తోందని వ్యాఖ్యానించారు. సభ్యులు ప్రజల సమస్యలు ప్రస్తావించేందుకు సభకు వస్తారని.. ఇలా ఆందోళన చేసేందుకు కాదన్నారు. పదేళ్ల భారాస పాలన.. కచరా గవర్నెన్స్ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.'ఇవాళ సభలో జరిగింది భారాస సంస్కృతికి నిదర్శనం. భారాస సభ్యులకు కేసీఆర్ బోధించింది ఇదేనా? ధరణి.. ఒక కుటుంబం కోసం.. ఒక పార్టీ కోసమే తెచ్చారు. భూముల ఆడిటింగ్ జరగాలని పదేళ్లుగా డిమాండ్ చేస్తున్నా. నా డిమాండ్‌ను భారాస ఏనాడూ పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా భూముల ఆడిటింగ్ చేయాలి' అని అక్బరుద్దీన్ కోరారు. సభలో చర్చ కొనసాగుతుండగానే భారాస సభ్యులు వాకౌట్ చేశారు. సభలో భారాస సభ్యుల తీరు ఏమాత్రం బాగోలేదని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. భారాస నేతలు పదేళ్ల పాటు తెలంగాణ ప్రజల గొంతు నొక్కేశారని మండిపడ్డారు. 'మా గొంతు నొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? తప్పుడు కేసు పెట్టారని కేటీఆర్ భావిస్తే నిరాహార దీక్ష చేయవచ్చు కదా?అలా చేస్తే కనీసం సానుభూతి అయినా వస్తుంది' అని కూనంనేని అన్నారు.

# మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ప్రభుత్వం

హైదరాబాద్,డిసెంబర్ 20 ప్రజావినికిడి:

హైదరాబాద్ మెట్రో రైలు కొద్దికాలంలోనే విశేష ప్రజాదరణ పొందింది. ట్రాఫిక్, కాలుష్య రహితమైన ప్రయాణాన్ని అందిస్తూ విభిన్నవర్గాలకు చేరువైంది. ప్రయాణికులకు మెరుగైన రవాణా అందిస్తూ రికార్డులు క్రియేట్ చేస్తోంది. నిత్యం 5 లక్షల మందికి పైగా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేస్తోంది హైదరాబాద్ మెట్రో. ఏడేళ్లు పూర్తి చేసుకున్న హైదరాబాద్ మెట్రో ఎన్నో మైలురాళ్లను క్రియేట్ చేసింది. ఏడేళ్ల క్రితం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన హైదరాబాద్ మెట్రో రైలులో ఇప్పటివరకు 63 కోట్ల మందికి పైగా ప్రయాణం చేశారు. సగటున ప్రతిరోజు 4.75 లక్షల మంది మెట్రో ప్రయాణం చేస్తుండగా.. గరిష్టంగా 5.63 లక్షల మంది ప్రయాణికులుగా జర్నీ చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. మెట్రో ప్రాజెక్టుల్లో ఢిల్లీ మెట్రో ప్రథమ స్థానంలో ఉంటే.. హైదరాబాద్ మెట్రో మూడోస్థానంలో కొనసాగుతోంది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టంలో మెట్రో రైళ్లు బ్యాక్ బోన్‌గా ఉంటున్నాయి. ప్రారంభంలో మెట్రో ప్రయాణాలపై అంతగా ఆసక్తి చూపని నగరవాసులు.. ఆ తర్వాత మెల్ల మెల్లగా మెట్రో ప్రయాణం వైపు మొగ్గు చూపారు. ప్రస్తుతం ఎల్బీనగర్-మియాపూర్, నాగోల్-రాయదుర్గం, జేబీఎస్-ఎంజీబీఎస్ మూడు కారిడార్లలో సేవలందిస్తోంది హైదరాబాద్ మెట్రో. ప్రస్తుతం మూడు కారిడార్లలోనూ ప్రయాణికుల రద్దీ ఎక్కువగానే ఉంటోంది. హైదరాబాద్ మహానగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమిస్తూ, వేగంగా ప్రయాణించేందుకు ఎక్కువ శాతం మెట్రోను ఆశ్రయిస్తున్నారు. వీరితోడు ఉద్యోగులు, విద్యార్థులు సైతం ప్రయాణాలకు ఇష్టపడుతున్నారు. దీంతో మెట్రో రైలులో సైతం విపరీతమైన రద్దీ ఏర్పడుతోంది. బిజినెస్ వేళల్లో కనీసం కాలు నిలపలేని పరిస్థితి. ప్రస్తుతం ట్రైన్లలో కూర్చుని ప్రయాణాలు చేసేందుకు ఏమాత్రం అవకాశం దొరకడం లేదు. ఈ క్రమంలోనే మెట్రో కంపార్ట్‌మెంట్ల సంఖ్య పెంచాలని ప్రయాణికులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మెట్రో ప్రయాణికుల రద్దీపై రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో రైల్ 3 కోచ్‌లతో నడుస్తోంది. కావున రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు కోచ్‌లను ఏర్పాటు చేయాలన్న అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మెట్రోను 3 కోచ్‌లతో నడిపేందుకు డిజైన్ చేసినట్లు తెలిపిన మంత్రి.. దాన్ని 6 కోచ్‌లుగా మార్చేందుకు ప్లాన్ చేస్తున్నామన్నారు. త్వరలోనే ఆరు కోచ్‌లుగా అప్‌గ్రేడ్ చేసేందుకు మెట్రో అధికారులు, ఎల్ అండ్ టీ యాజమన్యంతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. కోచ్‌ల పెరిగితే, హైదరాబాద్ మెట్రోలో ప్రయాణికుల రద్దీ తగ్గుతుందని, కూర్చొని ప్రయాణించే వీలు కలుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.ఇక మెట్రో సెకండ్ ఫేజ్‌కు కూడా రేవంత్ సర్కార్ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే! రెండో దశలో చేపట్టబోయే పనులపై డీపీఆర్ రెడీ అయింది. శంషాబాద్ విమానాశ్రయం వరకు నిర్మించేందుకు ప్రతిపాదించిన మెట్రో మార్గం.. పలు ప్రత్యేకతల సమాహారంగా ఉండబోతోంది. ఎయిర్‌పోర్ట్ కారిడార్‌లో అండర్ గ్రౌండ్ మార్గం నిర్మించేలా ప్రణాళిక రెడీ చేశారు. నాగోల్-ఎయిర్‌పోర్ట్, రాయదుర్గ్-కోకాపేట్, ఎంజీబీఎస్-చంద్రాయణగుట్ట, మియాపూర్-పటాన్‌చెరు, ఎల్‌బీనగర్-హయత్‌నగర్, మియాపూర్ %-% పటాన్‌చెరు వరకు అవకాశం ఉన్న చోట డబుల్ డెక్కర్ నిర్మిస్తారు. రెండో దశలో ప్రతి కిలో మీటరుకు రూ.318 కోట్లు ఖర్చు అవుతుంది.

# ఉభయ సభల్లో కొనసాగిన నిరసనలు

(మొదటి పేజి తరువాయి)

శుక్రవారం ఉదయం లోక్‌సభ సమావేశమైన వెంటనే 'ఒక దేశం, ఒకే ఎన్నికల'కు సంబంధించిన బిల్లుల పరిశీలనకు పార్లమెంట్ సంయుక్త కమిటీ ఏర్పాటు నిమిత్తం తీర్మానం ప్రవేశపెట్టవలసిందిగా న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌ను స్పీకర్ కోరారు. పార్లమెంట్ గేట్ల వద్ద ప్రదర్శనలు, నిరసనలను నిషేధిస్తున్న ఆదేశాలను స్పీకర్ చదువుతుండగా సభలో 'జై భీమ్' నినాదాలు ప్రతిధ్వనించాయి. నిరసనలు కొనసాగుతుండడంతో స్పీకర్ సభను నిరవధికంగా వాయిదా వేశారు.సభ కార్యకలాపాలు ప్రారంభం కావడానికి ముందుగానే కాంగ్రెస్ సభ్యులు 'జై భీమ్, జై జై భీమ్' అంటూ నినాదాలు చేయనారంభించారు. ప్రతిపక్ష సభ్యుల నినాదాల నడువ ప్రధాని నరేంద్ర మోడీ లోక్‌సభ చాంబర్‌లోకి అడుగు పెట్టారు. మేఘ్వాల్ తీర్మానాన్ని ప్రవేశపెడుతుండగా, మాణిక్కం ఠాగూర్ నేతృత్వంలో కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకుపోయారు. పార్లమెంట్ సెషన్ చివర్లో సంప్రదాయం ప్రకారం, 'వందే మాతరం' గీతం వినిపిస్తుండగా నిరసనకారులైన ప్రతిపక్ష సభ్యులు వెల్‌లో ఉండిపోయారు. టిఎంసి మినహా, డిఎంకె, ఎన్‌సిపి సహా చాలా వరకు ప్రతిపక్షాల సభ్యులు తమ సీట్లలో నుంచి నిరసనల్లో

# ధరణి అక్రమాలపై ఫోరెన్సిక్ విచారణ

హైదరాబాద్,డిసెంబర్ 20 ప్రజావినికిడి:

తెలంగాణలో ధరణి పోర్టల్ తీసుకొచ్చి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే ఈ చట్టాన్ని రద్దు చేసి భూ భారతీ తీసుకొచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ధరణి అక్రమాలపై దృష్టి పెట్టింది. ఈ చట్టం పేరుతో చేసిన కబ్జాలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ఫోరెన్సిక్ విచారణ చేస్తున్నట్టు సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. 'ధరణి'పై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 1 లక్షా 50 వేల కోట్ల విలువ చేసే భూములు చేతులు మారాయని మంత్రి పొంగులేటి ఆరోపించారు. లిటిగేషన్‌లో ఉన్న భూములను పార్ట్-బీ లో పెట్టి ఆ భూములను సక్రమం చేసుకున్నారని దోచిన భూములను బీఆర్ఎస్ నేతలు తమ అస్మదీయులకు విచ్చలవిడిగా రిజిస్ట్రేషన్లు చేశారన్నారు. కొన్నిచోట్ల భూములకు యజమానులు ఇక్కడ లేరని .. దేశ విభజన సమయంలో పాకిస్తాన్ వెళ్లిపోయారని, అధికారులు నో అబ్జెక్షన్ అని చెప్పారంటూ ఆ భూములను కూడా కాజేశారని పేర్కొన్నారు. ధరణి వల్ల అక్రమంగా రిజిస్ట్రేషన్ అయిన భూమి ముగ్గురు, నలుగురు వ్యక్తులు మీద మాత్రమే బదలాయింపు అయిందని ఆరోపించారు. ధరణి పేరుతో నిరుపేదల ఆస్తులను కూడా కొల్లగొట్టారన్నారు. అలాగే ధరణి వల్ల సుమారు 25 వేల ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతమయ్యాని ప్రభుత్వం భావిస్తోంది. ఒక్క ఇబ్రహీంపట్నం పరిధిలోనే 10 వేల ఎకరాలు అన్యాక్రాంతం చేశారని ప్రభుత్వ వర్గాలంటున్నాయి. అక్కడ ఎకరా రూ.10 కోట్ల విలువ ఉంటుందని న్యాక్రాంతమైన 25 వేల ఎకరాల భూముల మొత్తం విలువ రూ.2.50 లక్షల కోట్లుగా అంచనా వేస్తున్నారు. ధరణి మసుగులో జరిగిన భూ ఆక్రమనలన్నీ బయట పెడతామని, దీని వెనకాల ఎంత పెద్దవారున్నా వదిలే ప్రసక్తేలేదని ఇప్పటికే పలు సందర్భాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ సభ్యురాలు ప్రియాంక గాంధీ వాద్రా సభకు హాజరయ్యారు. చేసుకున్న భూ ఆక్రమణల మీద సమగ్ర విచారణ చేయడానికి సిట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అసెంబ్లీలో దీనిపై ప్రకటన చేయలేదు కానీ రేపో మాపో ఉత్తర్వులు జారీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకోకుండా భారాస సభ్యులు వక్రబుద్ధితో వ్యవహరిస్తున్నారని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. 'భారాస సభ్యులు భూ భారతి బిల్లును ఆమోదించకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారి తీరు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉంది. సభలో గూండాగిరి, దౌర్జన్యం, రౌడీయిజం లేకుండా స్పీకర్ చర్యలు చేపట్టాలి. భారాస హయాంలో తీసుకొచ్చిన 'ధరణి' పోర్టల్ తప్పులతడకగా ఉందని కేసీఆర్‌కు తెల అవి చట్టంలో పొందుపరచాలని భావించాం. కేసీఆర్ రాలేదు.. సభలో ఉన్నవాళ్లు ఊరకంగా గొడవ చేస్తున్నారు. భారాస చిల్లర వేషాలను ప్రజలు హర్షించరు' అని పొంగులేటి వ్యాఖ్యానించారు. అంతకుముందు హరీశ్‌రావు తీరుపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారాస సభ్యుల ఆందోళన సందర్భంగా స్పీకర్ మాట్లాడారు. 'హరీశ్‌రావు తీరు రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసేలా ఉంది. సభను తప్పుదోవ పట్టించడం సరికాదు.

# అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలకు ఫెడరేషన్ ఖండన..




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ చేసిన అవమానకర వ్యాఖ్యలను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఖండించింది. పార్లమెంటులో అమిత్షా ఇష్టారాజ్యంగా మాట్లాడారని తప్పుబట్టింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే అమిత్ హోంమంత్రి అయ్యారని గుర్తు చేశారు. ఎస్సీ,ఎస్టీలు, బీసీలు,మైనార్టీలు, పేదలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే రక్షణగా ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయాల కోసం ఏదిపడితే అది రాజ్యాంగసభలో మాట్లాడటం అమిత్ షా అహంకారానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ రాజ్యాంగ రచన సంఘానికి అధ్యక్షుడే కాకుండా జర్నలిస్టు కూడా అని గుర్తు చేశారు. దేశంలో కులం,మతం,ప్రాంతం ఆధారంగా సమాజ మనుగడ ఉండకూడదని అంబేద్కర్ భావించారనీ, ఆమేరకు రాజ్యాంగంలో రక్షణలు ఏర్పాటు చేశారని వివరించారు. పలుపత్రికలను స్థాపించిన అంబేద్కర్ తన జీవితాన్ని దేశంలోని పేదల జీవితాల ఉద్ధరణకు అంకితం చేశారని అభిప్రాయపడ్డారు. దేశ రాజధానిలోని పార్లమెంటు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని సూచించారు.

# సీనియర్ జర్నలిస్ట్ హష్మి కుమార్తె మృతికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంతాపం..

ప్రజావినికిడి,(హైదరాబాద్): నల్లగొండ బిడ్డ, హైదరాబాద్ లో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్ట్,సియాసత్ పత్రిక చీఫ్ రిపోర్టర్ మహ్మద్ షహబుద్దీన్ హమీద్ హష్మి కుమార్తె అమ్మారా అఫ్జామ్(24) మృతిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. బంగారు భవిష్యత్ ఉన్న అమ్మారా అఫ్జామ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని అయన అన్నారు. ఈ కష్టసమయంలో వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

# కోలన్ శంకర్ రెడ్డి ని సన్మానించిన భారత జాగృతి సంస్థ..



ప్రజావినికిడి,(బాలాపూర్): బిజెపి రంగా రెడ్డి జిల్లా రాష్ట్ర నాయకులు మాజీ సింగల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి ని 36 సంవత్సరా లు గా బిజెపి పార్టీ లో సేవలు అందిస్తున్న సందర్భం గా వారిని భారత జాగృతి సంస్థ బాలాపూర్ మండలం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనం గా సన్మానించారు. ఈ కార్య క్రమంలో జి. మధు,కృష్ణ రెడ్డి,మాధవి,అంజలి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరిట మొక్కను నాటిన కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..



ప్రజావినికిడి,(నాగోల్): శుక్రవారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ రోడ్ నెంబర్ -6/బి లో వనమహోత్సవం సందర్భంగా అమ్మ పేరుతో మొక్కను నాటిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ఈ సందర్భంగా కార్పొరేటర్మాట్లాడుతూ, నేను అమ్మ పేరిట ఒక మొక్క నాటాను,మీరు కూడా మీ అమ్మ కి గుర్తుగా ఒక మొక్కను నాటండి. ఈ సృష్టిలో మనుషులే కాదు సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందంగా ఆరోగ్యంగా వెళ్లాలి అంటే కచ్చితంగా కావలసింది స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు. అటువంటి గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలి అంటే కచ్చితంగా మొక్కలు అనేవి అధికంగా నాటాలి. ఈ కార్యక్రమంలో సాయి నగర్ కాలనీ వాసులు మల్లారెడ్డి , సిద్దలా ఐలయ్య,నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కిష్టమూర్తి,సత్తయ్య, యుగంధర్ రెడ్డి,మహేందర్ యాదవ్,ఎల్ఐసి సత్యం,హార్టికల్చర్ ఏ ఈ మేధ,సూపర్వైజర్ మానస కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ ను సన్మానించిన ఎమ్మెల్యేలు



ప్రజావినికిడి,(హైదరాబాద్): శాసనసభలో భూ భారతి బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ని స్పీకర్ ఛాంబర్ లో సన్మానించి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్,రామ్మోహన్ రెడ్డి,మనోహర్ రెడ్డి, కాలె యాదయ్య, బత్తుల లక్ష్మ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆస్తిని దుర్వినియోగం చేస్తే సహించేది లేదు..





## కూన శ్రీశైలం గౌడ్..

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొంపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రక్కన ప్రజల తాగు నీటి కోసం 2017 లో నిర్మించిన వాటర్ ట్యాంకులను ఎలాంటి సమాచారం అందించకుండా కాంట్రాక్టర్ కూలగొట్టిన తీరును తీవ్రంగా ఖండించిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ అనంతరం కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిత తనిఖీ చేసి విద్యార్థులకు మరుగుదోడ్లు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పాఠశాల హెడ్మాస్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపెల్లి గ్రామ మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్,మాజీ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి,ఆదిరెడ్డి మోహన్ రెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ కావాలి గోపాల్, పూర్ణచంద్రరావు, అశోక్ రెడ్డి,దశరథ్, ఆంజనేయులు ముదిరాజ్,శ్రీనివాస్ గౌడ్, ల?దీర్,నవీన్ ముదిరాజ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ డివిజన్ పోలీసులకు వారి కుటుంబాలకు క్యాన్సర్ పై రెండు రోజుల ఉచిత మెగా క్యాంపు..

**ఉచిత మెగా క్యాంప్ ఏర్పాటుచేసిన గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్..**

**ఆరోగ్యానికి సంబంధించి అన్ని పరీక్షలు ఉచితం..**

**గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేసిన ఏసిపి రంగస్వామి..**




ప్రజావినికిడి,(షాద్ నగర్): షాద్ నగర్ డివిజన్ లో ని పోలీసులకు అలాగే వారి కుటుంబాలకు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ అలాగే ఎస్సీ ఎస్సీ ఆధ్వర్యంలో క్యాన్సర్ అదేవిధంగా ఇతర రోగాలపై పై రెండు రోజుల ఉచిత మెగా క్యాంప్ ని ఏర్పాటు చేసినట్లు ఏసీబీ రంగస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసులకు అదేవిధంగా వారి కుటుంబాలకు ఈసీజీ ఎక్స్రేలు,కంటి పరీక్షలు,చాతి పరీక్షలు,రొమ్ము క్యాన్సర్లకుసంబంధించి ఉచితంగా మెగా క్యాంపులో పరీక్షలు నిర్వహిస్తున్నారని, ఇప్పటికే పోలీసు కుటుంబాలకు సంబంధించిన వారికి 50 మందికి పరీక్షలు జరిగాయని,ఈ అవకాశం అందరూ వినియోగించుకోవాలని ఏసిపి రంగస్వామి కోరారు. సిపి అవినాష్ బాబు,జాయింట్ సిపి డేవిడ్ జోయల్,డిసిపి రాజేష్ ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణ సిఐ విజయకుమార్, రూరల్ సీఐ నర్సయ్య లు పాల్గొనగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు,సిపి రమేష్ బాబుకు,గ్రేస్ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

# పిగ్లీపురం గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి ఇరుముడి పూజ

## స్వాములకు అన్నదాన ప్రభువుగా కోట సుజాత ప్రభాకర్ రెడ్డి..





ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్): అబ్దుల్లాపూర్మెట్ మండలం పిగ్లీపురం గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర శ్రీ అయ్యప్ప స్వామి ఇరుముడి పూజ మహోత్సవం వానికి స్వాములకు అన్నదాత ప్రభువుగా కోట రాంరెడ్డి నిర్మలమ్మ కోట సుజాత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప ఆశీస్సులు మా కుటుంబం పై గ్రామం ప్రజలపై ఉండాలని గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలని స్వాముల ఆశీస్సులు అయ్యప్ప స్వామి దీవెనలు మా గ్రామ ప్రజలను చల్లగా చూడాలని కోరుకుంటున్నాను అని కోట సుజాత ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి గురు స్వామి, హనుమంతు యాదవ్ సన్నిధానం గురు స్వామి, గురుస్వాములు ఘంట స్వాములు కత్తి స్వాములు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# నాల్గవ రోజు కమర్షియల్ టాక్స్ జట్టు పై చీఫ్ రేషన్ ఆఫీస్ జట్టు,డీఈఓ జట్టు పై యూత్ ఫోర్స్ జట్టు ఘన విజయం..




ప్రజావినికిడి, (నాంపల్లి): టీఎన్జీఎస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆట పోటీల భాగంగా శుక్రవారం మహిళల ఇండోర్ ఆట పోటీలకు కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా.ముజీబ్ ప్రారంభించారు. కార్యక్రమానికి అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ కోశాధికారి సయ్యద్ అసదుద్దీన్, కేంద్ర సంఘం క్రీడా కార్యదర్శి బొలిగిద్ద శంకర్,హైదరాబాద్ జిల్లా మాజీ కార్యదర్శి జి.ప్రభాకర్, మాజీ సభ్యురాలు జానకి, ప్రత్యేక ఆహ్వానితులు సీమ ముజీబ్,కుమారి బి.రెచల్ విచ్చేశారు. మహిళల ఆట పోటీలలో టగ్ ఆఫ్ వార్,మ్యూజికల్ చైర్స్,లెమన్ స్పూన్, రంగోలి పోటీలు జరిగాయి. స్వామినాథన్ క్రికెట్ మెమోరియల్ టోర్నమెంట్ లో భాగంగా నాల్గవ రోజు కమర్షియల్ టాక్స్ జట్టు పై చీఫ్ రేషన్ ఆఫీస్ జట్టు,డీఈఓ జట్టు పై యూత్ ఫోర్స్ జట్టు ఘన విజయాలు సాధించాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్,ఉపాధ్యక్షులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్,ఖలిద్ అహ్మద్, వైదిక్ శాస్త్ర, ముఖిమ్ ఖురేషి, శ్రీధర్ నాయుడు,గీతా సింగ్, సుజాత, మొహమ్మద్ వహీద్,ముహమ్మద్ ముస్తఫా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఏఎన్ఎం లను ఎలాంటి పరీక్ష లేకుండా వెంటనే రెగ్యులేషన్ చేయాలి..

### ఏఎన్ఎం కాంట్రాక్ట్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షురాలు డి. అరుణ..

### జిల్లా వైద్యాధికారి కార్యాలయం ముందు 48 గంటల దీక్షకు పూనుకున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు..

### గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న మమ్మల్ని రెగ్యులర్ చేయండి డి.అరుణ..

ప్రజావినికిడి,(రంగా రెడ్డి):
కాంటాక్ట్ ఏఎన్ఎం లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా వెంటనే రెగ్యులేషన్ చేయాలని కాంటాక్ట్ జిల్లా అధ్యక్షురాలు అరుణ అన్నారు.రంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్యాధికారి కార్యాలయం వద్ద 48 గంటల దీక్షకు కాంటాక్ట్ ఏఎన్ఎంలు పూనుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ 48 గంటల దీక్ష చేయడానికి కారణము ఏఎన్ఎం లు ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని తెలిపారు.అందరికీ కాంట్రాక్ట్ యధావిధిగా ఎటువంటి ఎగ్జామ్ లేకుండా రెగ్యులర్ చేయడానికి మేము ఈ దీక్షను పూనుకున్నాము. కాబట్టి గవర్నమెంట్ మా బాధలను చూసి మమ్మల్ని అందరినీ యధావిధిగా రెగ్యులర్ చేయాలని కోరుకుంటున్నాము. ఈ ఎగ్జామ్ రాయడానికి అర్హులేని సిస్టర్లు కూడా ఉన్నారు. ఎందుకంటే వాళ్లకు ఏజ్ అయిపోయింది ఈ ఎగ్జామ్ కంప్యూటర్ ఎగ్జామ్ పెట్టారు. ఇవి మేము రాయలేని




పరిస్థితి ఎందుకంటే ఇప్పుడు ఫ్రెషర్స్ ఉన్నా కొత్త పిల్లలు ఉన్నారు. వాళ్లతో మేము పోటీ పడలేము వాళ్లకు మేము గత 20 సంవత్సరాలు నుండి పనిచేస్తున్నాము. కానీ మా సర్వీస్ ని చూడట్లేదు.మా ఏజ్ ని చూడట్లేదు చూడకుండా గత 22 సంవత్సరాలుగా కాంటాక్ట్ చేస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి తాకిన న్యాయం చేయాలని వారు ప్రధానంగా కోరుతున్నారు.మాకు ఏదైనా సహకారం చేయాలని ఈ 48 గంటలు దీక్షను పూనుకున్నాము.ఈ 48 దీక్ష లో జిల్లా అధ్యక్షురాలు డి. అరుణ,జీ సువర్ణ, మనీ,పద్మ ,సునీత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 2024 వాలీబాల్ పోటీలలో బాలికల విభాగంలో ఫరూక్ నగర్ మండలం మొదటి బహుమతి కైవసం..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో జిల్లాస్థాయి సీఎం కప్ 2024 వాలీబాల్ పోటీలలో బాలికల విభాగంలో ఫరూక్ నగర్ మండలం మొదటి బహుమతి కైవసం చేసుకున్నది. ఫరూక్నగర్ మండలానికి ఇంతటి ఘనవిజయాన్ని అందించిన క్రీడాకారునిలు అలాగే ఫరూక్ నగర్ మండల ఇంచార్జ్ రాజశేఖర్ రెడ్డి పిడి,బాలయ్య పిడి, లక్ష్మణ చారి పిడి, శ్రీమతి రేణుక పిడి, శ్రీమతి రాధిక గురుకుల పి ఈ టి సీఎం కప్ 2024 మండల చైర్మన్ ఎంపీడీవో,ఎంఈఓ జిల్లాస్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైనందునకు ఫరూక్నగర్ పీడీలకు, పిఈటిలకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆటోడ్రైవర్‌ల చలో ఆసెంబ్లీ.. అడ్డుకున్న పోలీసులు

హైదరాబాద్,డిసెంబర్ 20 ప్రజావినికిడి:
తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆటోడ్రైవలర్లు చలో ఆసెంబ్లీ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ఆటో డ్రైవర్ల సంఘాల జెఎసి ఆధ్వర్యంలో ఎఐటియుసి రాష్ట కార్యాలయం హిమాయత్నగర్ నుండి చలో అసంబ్లీ కార్యక్రమం నిర్వయించగా పోలీసులు అడ్డుకొని ఆటో సంఘాల జాక్ కన్వీనర్ బి వెంకటేశం (ఎఐటియుసి), ఎ. సత్తిరెడ్డి (టిఎడిఎస్‌వి), మారయ్య




(బిఆర్‌టియు), ఎంఎ సలీం (యూనిటీ తెలంగాణ), టియుసిఐ నాయకులు ప్రవీణ్, ఎఐటియువి నాయకులు ఎస్. అశోక్, జంగయ్య, కృష్ణమూర్తి, ఎం కృష్ణయ్య, ఎం. శ్రీను, నజీర్, ఎ. బిక్షపతి యాదవ్, ఎండి ఉమర్ ఖాన్ తదితర నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి లాలాగూడ, అంబర్పేట్ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు.ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని, ఆటో డ్రైవర్లకు రూ. 12 వేలు ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో మీటర్ చార్జీలు పెంచాలని, ఆటో డ్రైవర్లకు ఆటో పర్మిట్ లు ఇవ్వాలని, ఓలా ఉబర్ సంస్థలను రద్దుచేసి ప్రభుత్వమే ఒక యాప్ తయారు చేయాలనే ప్రదాన డిమాండ్‌లను పరిష్కరించాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారు. గతంలో అనేక ఆందోళనను చేసినా ప్రభుత్వం పట్టిచుకోలేదు నేతలు ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికైనా ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# రూ. 600 కోట్లు లూటీకే ఫార్ములా ఈ-రేస్

### ఈ-ఫార్ములా సంస్థతో కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం

### విచారణలో ఉన్నందున వివరాలు వెల్లడించలేను

### సభలో సిఎం రేవంత్ రెడ్డి వివరణ

హైదరాబాద్,డిసెంబర్ 20 ప్రజావినికిడి:
ఈ-ఫార్ములా సంస్థతో జరిగిన కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం అంతా ప్రజల ముందు పెడతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో కేటీఆర్ ఈ-ఫార్ములా కేసుపై సీఎం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బీఏసీ మీటింగ్‌లో 9 అంశాలు ఇచ్చారు.. దీంట్లో ఈ ఫార్ములా గురించి ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఈ ఫార్ములా ప్రతినిధి తనను కలిశారని.. ఎవరు వచ్చినా అందరినీ కలుస్తానని చెప్పారు. ఈ ఫార్ములా ప్రతినిధిని తన ఇంట్లో కలిశానని అన్నారు. తనకేం సంబంధం అని అడిగానన్నారు. కేటీఆర్‌తో అంత సెటిల్ చేసుకున్నానని ఫార్ములా ప్రతినిధి అన్నారు.. అధికారులతో మాట్లాడి చెప్తా అన్నానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ-కార్ రేస్ ప్రతినిధి తనను కలవడంతోనే ఈ బండారం బయటపడిందని



ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఏసీబీ విచారణలో ఉన్నందున ఇప్పుడు పూర్తి వివరాలు చెప్పలేనని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇక్కడ తానేం చెప్పినా కోర్టుకు వెళ్లి సీఎం తన మీద కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని కోర్టుకు చెప్పుకుందాం అనుకుంటున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఫార్ములా సంస్థతో జరిగిన కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం అంతా ప్రజల ముందు పెడతానని పేర్కొన్నారు. వెంటనే విచారణ జరపాలని.. అధికారులకు సూచించానన్నారు. ఇప్పటి వరకు నాలుగుసార్లు సభ జరిగింది.. కానీ దీని గురించి చర్చకి అడగలేదని అన్నారు. ట్విట్టర్ పిట్ట ఇన్నాళ్లు ఎక్కడ పోయాడు.. బీఆర్ఎస్ వాళ్లకు మెదడు కూడా పోయినట్టు ఉందని సీఎం దుయ్యబట్టారు. ఎక్కడికైనా వస్తా.. చర్చ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అవసరం అనుకుంటే వాళ్ల పార్టీ ఆఫీస్ కి ఐనా వెళ్తానని తెలిపారు. హెచ్ఎండీఏ ఖాతాలోని డబ్బులు లండన్ కంపెనీకి ఎలా వెళ్ళాయని సీఎం అడిగారు. ఈ- కార్ రేస్ అగ్రిమెంట్ రూ.55 కోట్లు కాదు.. రూ.600 కోట్లు అని ముఖ్యమంత్రి తెలిపారు. రూ. 600 కోట్లు లూటీ చేయాలని ఫార్ములా ఈ-రేస్ తెచ్చారని సీఎం పేర్కొన్నారు. నగదు బదిలీ చేయాలంటే ఆర్బీఐ అనుమతి ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్లు రద్దు చేయండని అంటున్నారు.. విచారణ జరగకుండా రద్దు చేస్తారా..? అని సీఎం ప్రశ్నించారు. విచారణ అడిగింది వాళ్ళే.. డిమాండ్ చేసింది వాళ్ళేనని సీఎం తెలిపారు. చర్చకు నేను వెనక్కి పోయే వాడినా అధ్యక్షా.. దేని మీద నైనా చర్చకు సిద్ధంగా ఉంటానని ముఖ్యమంత్రి చెప్పారు. హరీష్ రావు అడిగితేనే ఓఆర్ఆర్ పై సిట్ వేశామన్నారు. ఈ విషయంపై కేసీఆర్ ఇంట్లో గొడవ జరిగిందని తెలిపారు. ఇంటికి వెళ్లాక హరీష్ కు కొరడా దెబ్బలు ఉంటాయన్నారు. హరీష్ బాధను తాను అర్థం చేసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## జమిలీ జెపిసిలో తెలంగాణ నుంచి ఎంపి డాక్టర్ లక్ష్మణ్‌కు స్థానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20 ప్రజావినికిడి:
'వన్ నేషన్..వన్ ఎలక్షన్' బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంట్ కమిటీలో తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌కు స్థానం లభించింది. ఆంధ్రప్రదేశ్ నుంచి వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి నియామితులయ్యారు. ముందుగా లోక్ సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది ఉంటారని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం



తన నిర్ణయంలో మార్పులు చేస్తూ తాజాగా విడుదల చేసిన బులెటిన్‌లో లోక్ సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది ఉంటారని ప్రకటించింది. పెరిగిన జేపీసీ సభ్యుల జాబితాలో తెలంగాణ నుంచి డాక్టర్ కే.లక్ష్మణ్ కు స్థానం దక్కింది.లోక్ సభ నుంచి కొత్తగా బీజేపీ నుంచి వైజయంత్ పండా(ఒడిశా), సంజయ్ జైశ్వాల్(బీహార్), చోటేలాల్ (యూపీ ఎస్పీ), అనిల్ యశ్వంత్ దేశాయ్ (మహారాష్ట్ర, శివసేన యూబీటి), శాంభవి(ఎల్జేపీ రాంవిలాస్ బీహార్), కే.రాధాకృష్ణన్ (కేరళ సీపీఎం)లు ఉన్నారు. దీంతో జేపీసీలో బీజేపీ సభ్యుల సంఖ్య 12కు చేరింది. అటు రాజ్యసభ నుంచి ఘ్యాన్ శ్యామ్ తివారీ, భూభానేశ్వర్ కలిత, కే.లక్ష్మణ్, కవిత పటిదార్, సంజయ్ కుమార్ జా, రణదీప్ సింగ్ సుర్జీవాల, ముకుల్ బాలకృష్ణ వాస్నిక్, సాకేతో గోఖలే, పి.విల్సన్, సంజయ్ సింగ్, మానస్ రంజన్ మంగరాజ్, వి.విజయసాయిరెడ్డిలు ఉన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఎన్నికల ఖర్చు కూడా ఒక ఖర్చేనా?

న్యూఢిల్లీ, డిసెంబర్ 20 ప్రజావినికిడి:
ఎన్నికలనేవి ప్రజాస్వామ్యంలో పండుగ వంటివి. పండగ ఖర్చును చూసి ఎవరూ భయపడరు. ఉన్నవాడు లేని వాడు అంతా తమకు ఉన్న దాంట్లో పండగ చేసుకుంటారు. అలాంటి ప్రజాస్వామ్య పండుగకు ప్రభుత్వం చేసే ఖర్చును బూచీగా చూపించి మోడీ సర్కార్ జమిలీ ఎన్నికలను ముందుకు తెచ్చింది. నిజానికి ఖర్చు మాట పైకి చెబున్నది. లోగుట్టు వేరే. ప్రపంచంలో ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థలో ఎన్నికల ఖర్చు కూడా ఒక ఖర్చేనా అనిపిస్తుంది సామాన్యుడికి సైతం. ఎన్నికల ఖర్చు ఆదా అంటే.. అది ఎన్నికల నిర్వహణ ఖర్చు ఆదానా లేక రాజకీయ పార్టీలు పెట్టే ఖర్చులు
తగ్గించుకునేందుకా! లోక్ సభ ఎన్నికలు ఒక సారి, అసెంబ్లీ ఎన్నికలు ఒక సారి వస్తే.. రెండు సార్లు నేతలు ఓటుకు నోటు ఇవ్వాలి, ప్రచారానికి భారీగా ఖర్చు పెట్టాలి, మందు ముక్క కు ఖర్చు పెట్టాలి.. అదే ఒకేసారి ఎన్నికలు వచ్చేస్తే ఖర్చులో ఖర్చు తగ్గిపోతుంది! అసెంబ్లీ ఎన్నికలకు, లోక్ సభ ఎన్నికలకు రెండు సార్లు నోటు ఇవ్వాల్సిన పని ఉండదు, ఇక ప్రచార ఖర్చు అయితే మరింతగా తగ్గిపోతుంది! బహుశా నేతలకు ఒకేసారి ఖర్చు చేసి ఐదేళ్ల పాటు ఇష్టానుసారం వ్యవహరించుకోవ డానికే ఈ జమిలి ఎన్నికల ఆలోచన కాబోలు! అయితే ఈ మాత్రం ఆలోచన, ఈ మాత్రం జ్ఞానం అమెరికా వంటి దేశానికి ఎందుకు లేదో మరి. అక్కడి ప్రతి నాలుగేళ్లకూ ఒకసారి ఎన్నికలు పెట్టుకున్నారు. శతాబ్దాల నుంచి అలాగే కొనసాగిస్తూ ఉన్నారు! మన దగ్గర ప్రధానికి అవకాశం ఐదేళ్లు, ముఖ్యమంత్రికి అవకాశం ఐదేళ్లు.. అన్ని ప్రజాస్వామ్య బద్ధ




పదవులకూ ఐదేళ్ల కాలాన్ని ఇచ్చింది భారతరాజ్యాంగం. అమెరికాలో మరీ నాలుగేళ్లే అవకాశం. ఐదేళ్లతో పోలిస్తే నాలుగేళ్లు ఒక ఏడాది ముందుగానే గడిచిపోతాయి. సర్దుకోవడానికి ఏడాది పడుతుంది, చివరి ఏడాది ఎన్నికల ఏడాది. మధ్యలో మిగిలింది రెండేళ్ల సమయమే.. అయితే ఏ అమెరికన్ ప్రెసిడెంట్ కూడా నాలుగేళ్లు మరీ తక్కువ కాలం, దాన్ని ఐదేళ్లు చేయాలనో, ఆరేళ్లు చేయాలనో వాదించలేదు! అలా తమ పదవీ కాలాన్ని పెంచుకునే ప్రయత్నాలనూ చేయలేదు!
ఎన్నికల ఖర్చు గురించి తెగ బాధపడిపోతూ ఇప్పుడు భారత ప్రభుత్వం ఒక దేశం ఒక ఎన్నికలు అంటూ వాదిస్తూ ఉంది. అయితే ఏదైనా 'ఒకే' అనేది భారత్‌కు వర్తింపచేయటం చాలా కష్టం. అసలు కుదరదు. ఎందుకంటే మనది భిన్నత్వం! భిన్నత్వంలో ఏకత్వమే భారత ప్రజాస్వామ్యానికి ఊపిరి పోస్తూ వచ్చింది. అయితే మరీ ముఖ్యంగా 2014 నుంచి ఒకటే ఒకటే.. అనే మాట బాగా వినిపిస్తూ ఉంది. ఒకటే భాష, ఒకటే మతం, ఒకటే పౌరసత్వం, ఒకటే ఎన్నిక.. ఇలాంటి వాదనలు ముఖ్యమైన పదవుల్లోని వారి నుంచి వినిపిస్తూ ఉన్నాయి. ఒక్కక్కటిగా సాధించుకుంటూ ఉన్నారు! మరి ఇప్పుడు ఒకేసారి ఎన్నికలు జరిగిపోతే ఆ తర్వాత ఐదేళ్లు ఇక ఏం చేసినా అడిగే వారు ఉండరనా!
మొన్నటి వరకూ మోడీజీకి చాలా కష్టం ఉండేది. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలంటే కర్ణాటక చుట్టూ నెల రోజుల పాటు తిరగాలి, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలంటే మహారాష్ట్ర కు తనే సీఎం అభ్యర్థిని అన్నట్టుగా ప్రచారం చేయాలి.. ఇలా దేశంలో ఎక్కడ అసెంబ్లీ ఎన్నికలు వచ్చినా.. ప్రధానిగా కన్నా.. ఆ రాష్ట్రానికి తనే సీఎం క్యాండిడేట్ అన్నట్టుగా మోడీ ప్రచారం చేసి పెట్టే వాళ్లు! మరి ఈ ఇబ్బంది వద్దనే.. ఒక దేశంలో అన్ని రాష్ట్రాలకూ, అన్ని లోక్ సభస్థానాలకూ ఎన్నికలు జరిగేస్తే? ఆ తర్వాత మోడీ కి ఇలా ముఖ్యమంత్రి అభ్యర్థి తరహాలో ప్రచారం చేయాల్సిన అవసరం తప్పుతుంది! ఇక ఆయన ఎంచక్కా ప్రధానిగా తన పనుల్లో మునిగిపోవచ్చు. అలాగే యూపీ అసెంబ్లీ ఎన్నికలంటే పెట్రో ధరలను పెంచకుండా కొన్నాళ్లు ఓపిక పట్టే వారు, ఎన్నికల షెడ్యూల్ వచ్చిన రోజు నుంచి పోలింగ్ ముగిసే రోజు వరకూ ధరల హెచ్చులు ఉండేవి కావు. అలాగే కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలున్నప్పుడు కొన్ని ప్రజాకర్షక పథకాలు ఉండేవి. ఇక వాటి అవసరం కూడా ఉండదు. ఎలాగూ దేశమంతా ఐదేళ్లకు ఒకసారి అన్ని ఎన్నికలూ అయిపోతాయి కాబట్టి? ఇక ఆ రెన్నాళ్లూ ప్రజాకర్షక పథకాలు అమలు చేస్తే చాలు, ఆ తర్వాత ఐదేళ్లూ ఆడింది ఆట, పాడింది పాట! కార్పొరేట్లకు వంత పాడుకోవచ్చు , సామాన్య ప్రజలు మరో ఐదేళ్ల వరకు సైలెంట్‌గా మూలనపడి ఉంటారు.

## ఏప్రిల్ 13న మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష



హైదరాబాద్,డిసెంబర్ 20 ప్రజావినికిడి:
రాష్ట్రంలో మోడల్ స్కూళ్లలో 6 నుంచి 10వ తరగతిలో ప్రవేశాల కోసం ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు 6వ తరగతిలో ప్రవేశాలకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు 7 నుంచి 10 తరగతులలో ప్రవేశాలకు పరీక్ష ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. జనవరి 6వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. పరీక్ష ఫీజు కింద ఎస్సి,ఎస్టి, బిసి,ఇడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.125, మిగతా వారు రూ. 200 చెల్లించాలి. మరిన్ని వివరాలకు http://telanganams.cgg.gov.in% వెబ్‌సైట్‌ను చూడాలి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# వచ్చే ఐదేళ్లలో ఈవీ రంగం వేగంగా అభివృద్ధి

### 2030 నాటికి రూ.20 లక్షల కోట్ల స్థాయికి..
### ఉద్యోగాల కల్పన కూడా ఎన్నో రెట్లు పెరుగుతుంది
### భారత్‌లో ప్రారంభ దశలోనే ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు
### వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాలు
### కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి గడ్కరీ వెల్లడి



న్యూఢిల్లీ, డిసెంబర్ 20 ప్రజావినికిడి:
భారత్ ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవీ) రంగం వచ్చే ఐదేళ్లలో వేగంగా అభివృద్ధి చెందుతుందని, 2030 నాటికి రూ.20 లక్షల కోట్ల స్థాయికి చేరే అవకాశం ఉందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ గురువారం (డిసెంబరు 19) వెల్లడించారు. ఉద్యోగాల కల్పన కూడా ఎన్నో రెట్లు పెరుగుతుందని అంచనా వేశారు. భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్పటికీ ప్రారంభ దశలోనే ఉన్నాయి. మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ %-% డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా %జుఎ%లు రిజిస్టర్ అయినట్లు తెలిపారు. ఇది మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే చాలా తక్కువ. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్పటికీ ప్రారంభ దశలోనే ఉన్నాయి, మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాతో ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మరియు డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా %జుఎ%లు రిజిస్టర్ అయ్యాయి, విభాగాల్లో మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే తక్కువ. కానీ 2030 నాటికి పరిస్థితి పూర్తిగా మారుతుందని మంత్రి అన్నారు. ఈవీ పర్యావరణ వ్యవస్థలో సుమారు 5 కోట్ల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేశారు. ప్రస్తుతం రూ.4.50 లక్షల కోట్లుగా ఉన్న మార్కెట్ ఐదు రెట్టు పెరిగి 2023 నాటికి రూ.20 లక్షల కోట్ల మార్కెట్‌కు చేరుకుంటుందని, భవిష్యత్తులో భారత్ గ్లోబల్ ఈవీ హబ్‌గా మారాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈవీల ఫైనాన్స్ మార్కెట్ పరిమాణం కూడా రూ.4 లక్షల కోట్లకు చేరొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం '8వ క్యాటలిస్ట్ కాన్ఫరెన్స్ ఆన్ సస్టెయినబిలిటీ ఆఫ్ ఈవీ వెహికల్ ఇండస్ట్రీ- ఈవీఎక్స్‌పో 2024' సమావేశంలో మంత్రి ఈ మేరకు వెల్లడించారు. రవాణా రంగం నుంచే 40 శాతం వాయు కాలుష్యం నమోదవుతోందని, అలాగే శిలాజ ఇంధనాల దిగుమతులు రూ.22 లక్షల కోట్ల స్థాయికి చేరినట్లు తెలిపారు. ఇది అతి పెద్ద ఆర్థిక సవాలుగా ఇది మారిందని వివరించారు. అందువల్లనే కేంద్ర ప్రభుత్వం హరిత ఇంధనంపై అధికంగా దృష్టి సారిస్తోందని, మొత్తం విద్యుత్‌లో 44 శాతం సౌర విద్యుత్ ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. జల విద్యుత్, సౌర విద్యుత్, హరిత విద్యుత్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

# లక్షలకుపైగా బ్యాక్‌లాగ్ రిజర్వ్‌డ్ ఉద్యోగాలు భర్తీ

### ఉద్యోగాల భర్తీ కి అంతర్గత కమిటీని ఏర్పాటు చేస్తున్నాం
### కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడి



న్యూఢిల్లీ, డిసెంబర్ 20 ప్రజావినికిడి: షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగ (ఎస్టీ), ఇతర వెనకబడిన ఓబీసీ అభ్యర్థులకు 2016 నుంచి దాదాపు 4 లక్షలకుపైగా బ్యాక్‌లాగ్ రిజర్వ్‌డ్ ఉద్యోగాలు భర్తీ చేసినట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ గురువారం (డిసెంబర్ 19) తెలిపారు. ఈ మేరకు ఆయా మంత్రిత్వ శాఖలు, విభాగాలు అందించిన డేటా ప్రకారం వెల్లడించినట్లు ఆయన తెలిపారు. రిజర్వ్‌డ్ కేటగిరీలో బ్యాక్‌లాగ్ ఖాళీలతో సహా ఉద్యోగ ఖాళీలు ఏర్పడటం, వాటిని వెనువెంటనే భర్తీ చేయడం.. ఇది నిరంతర ప్రక్రియని మంత్రి జితేంద్ర రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. బ్యాక్‌లాగ్ రిజర్వ్‌డ్ ఖాళీలు ఏర్పడటానికి గల మూలకారణాన్ని అధ్యయనం చేయడానికి, ఖాళీలకు కారణమయ్యే కారకాలను తొలగించడానికి, వాటిని భర్తీ చేయడానికి ఓ అంతర్గత కమిటీని ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంలోని అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాలకు ఆదేశాలు ఇప్పటికే జారీ చేసినట్లు మంత్రి సింగ్ అన్నారు. అలాగే ప్రత్యేక రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లను కూడా ఎప్పటికప్పుడు నిర్వహించేలా అదేశాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్‌కు సంబంధించిన ఉత్తర్వులు, సూచనలను సక్రమంగా పాటించేలా చూసేందుకు కేంద్ర ప్రభుత్వంలోని ప్రతి మంత్రిత్వ శాఖ, ప్రతి విభాగంలో డిప్యూటీ సెక్రటరీ, అంతకు పైస్థాయి అధికారిని లైజన్ ఆఫీసర్‌గా నియమించాలని మంత్రి అన్నారు. ప్రతి మంత్రిత్వ శాఖ విధుల నిర్వహణలో ఉద్యోగులకు సహాయం చేయడానికి లైజన్ ఆఫీసర్ ప్రత్యక్ష నియంత్రణలో ప్రత్యేక రిజర్వేషన్ సెల్‌ను సైతం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వంలోని ఖాళీల వివరాలను సంబంధిత మంత్రిత్వ శాఖల పరిధిలోని సంబంధిత ప్రభుత్వ సంస్థలు మాత్రమే నిర్వహిస్తాయని, వీటిల్లో ఖాళీగా ఉన్న పోస్టులను సకాలంలో భర్తీ చేసేలా ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వివరించారు. ఈ మేరకు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు ఆయన లిఖిత పూర్వక సమాధానం అందించారు.

# గిరిజన గ్రామాలకు మహర్దశ



### డోలీ బాధల నుంచి విముక్తి  పలు గ్రామాలకు రోడ్డు సౌకర్యం
### రూ.36.71 కోట్లతో, 39.32 కి.మీ. మేర రోడ్లు
### శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం పవన్
### గిరిజన ప్రాంతాల్లో పర్యటించి సమస్యలపై చర్చ

పార్వతీపురం, డిసెంబర్ 20 ప్రజావినికిడి:
గిరిజన ప్రాంతాలకు మహర్దశ దక్కింది. తరచూ డోలీలో ప్రయాణించే ప్రమాదం నుంచి బయటపడనున్నారు. రాష్ట్ర ప్రజల కష్టాలు తీరాలని తిరుపతి కొండ ఎక్కినప్పుడు మొక్కుకున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గం మక్కువ మండలం పనసభద్ర పంచాయతీ బాగుజోల గ్రామంలో ఆయన పర్యటించారు. గిరిజన ప్రాంతాల్లో స్వయంగా పర్యటించిన పవన్.. ప్రధాన మార్గం నుంచి బాగుజోల గ్రామానికి నడిచి వెళ్లారు.. గిరిజనుల కష్టాలను స్వయంగా చూసి తెలుసుకున్నారు.. గిరిజనులకు డోలీ మోతలు తప్పేలా కొత్త రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం నూతన రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం గిరిజన గ్రామాల్లో సుమారు రూ.36.71 కోట్ల వ్యయంతో, 39.32 కి.మీ. మేర నూతన రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు.. తద్వారా 55 గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. 2017 పోరాట యాత్ర సమయంలో గిరిజన ప్రాంతాల్లో పర్యటించినప్పుడు కొన్ని సమస్యలు చూశానని పవన్ తెలిపారు. తాగునీరు, రహదారులు లేక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ కట్టారు గానీ.. ఇక్కడ రోడ్లు మాత్రం వేయలేకపోయారని వైకాపా పాలనను విమర్శించారు. గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పవన్ అన్నారు. కూటమి ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోయినా గిరిజన ప్రాంతాల్లో రహదారులు నిర్మిస్తున్నట్లు చెప్పారు. సుందరమైన జలపాతాలు ఉన్న ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తన అభిమానులకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు..అయితే, ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతుండగా.. ఓజీ.. ఓజీ.. అంటూ ఆయన అభిమానులు నినాదాలు చేశారు.. వెంటనే వారికి స్వీట్ వార్నింగ్ ఇచ్చిన ఆయన.. ఓజీ.. ఓజీ.. అని అరవకండి.. నన్ను పని చేసుకోనివ్వండి అని సూచించారు.. నేను డిప్యూటీ సీఎంను అయినా.. ఇంకా సీఎం సీఎం అని అరుస్తున్నారు.. ఇది సరైంది కాదని హితవు చెప్పారు.. ఇక, తిరుబాటును, భాషను నేర్పించిన నేల ఇది.. మీరు సినిమాల మోజులో పడి? హీరోలకు జేజేలు కొట్టడం కాదు.. మీ జీవితాల మీద దృష్టి పెట్టండి అని సూచించారు.. ఇక, మాట్లాడితే అన్నా మీసం తిప్పు.. మీసం తిప్పు అంటారు.. నేను మీసం తెప్పితే రోడ్ల పడవు చాతీ మీద కొట్టుకుంటే రోడ్లు పడవు.. నేను ప్రధాని, ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లి చెబితే రోడ్లు పడతాయి.. అందుకే నన్ను పని చేయనివ్వండి అంటూ విజ్ఞప్తి చేశారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. 2019లో నన్ను గెలిపించలేదు? పరీక్షించారు నిలబడతాడో లేదో అని.. అది మంచిదే అన్నారు.. రోడ్ల నిర్మాణంలో క్వాలిటీ ఉందో మీరు చెక్ చేస్తూ ఉండాలి.. గొడవ పెట్టుకోండి అని సూచించారు.. డోలిలో గర్భిణీలు చనిపోతే నా చెల్లి, అక్క చనిపోయినంత బాధపడే వాడిని అంటూ గుర్తుచేసుకున్నారు పవన్ కల్యాణ్..

# ఇకపై వాట్సాప్ లో చాట్ జీపీటీ...

### యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోకుండానే వాట్సాప్ ద్వారా చాట్‌జీపీటీ సేవలు
### రోజువారీ వాడుకపై పరిమితి



న్యూఢిల్లీ, డిసెంబర్ 20 ప్రజావినికిడి:
ఇటీవల కాలంలో చాట్ జీపీటీ విస్తృతంగా ప్రజాదరణ పొందింది. దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ మద్దతున్న ఓపెన్ ఏఐ రూపొందించిన ఈ చాట్‌బాట్ మరింత అందుబాటులోకి రానుంది. ఇప్పటి వరకూ దీనిని వినియోగించుకోవాలంటే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంది. ఇప్పుడు వాట్సాప్‌లో కూడా చాట్ జీపీటీ సేవలను వినియోగించుకోవచ్చు. ఈ సేవలను ప్రపంచ వ్యాప్తంగా ఓపెన్‌ఏఐ అందుబాటులోకి తెచ్చింది. ౦18002428478 నంబర్‌తో వాట్సాప్‌లో చాట్ చేయొచ్చు. మనం అడిగిన ప్రశ్నలకు చాట్‌జీపీటీ సమాధానాలు ఇస్తుంది. భారత్‌లో కూడా దీన్ని వినియోగించుకోవచ్చు. ఇదే నంబర్‌కు కాల్ చేసి కూడా చాట్‌జీపీటీ సేవలు పొందవచ్చు. అయితే, ప్రస్తుతానికి కాల్ సదుపాయం కేవలం అమెరికా, కెనడాకు మాత్రమే పరిమితం. ప్రస్తుతం చాట్‌జీపీటీ సేవలు పొందాలంటే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. వాట్సప్‌లో అయితే ప్రత్యేకంగా అకౌంట్ అవసరం లేదు. అయితే రోజువారీ వాడుకపై పరిమితి ఉంటుంది. పరిమితి దగ్గర పడిన తర్వాత నోటిఫికేషన్ ద్వారా ఆ సమాచారం అందుతుంది. భవిష్యత్తులో చాట్‌జీపీటీ సెర్చ్, ఇమేజ్ బెస్ట్ ఇంటరాక్షన్, కన్వర్జేషన్ మెమొరీ లాగ్స్ వంటి సదుపాయాలు కూడా రానున్నాయి. ఇప్పటికే మెటా .. వాట్సాప్‌లో ఏఐ చాట్‌బాట్ సేవలను అందిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి పోటీగా ఓపెన్ ఏఐ అనౌన్స్‌మెంట్‌లో భాగంగా గురువారం చాట్‌జీపీటీ వాట్సాప్ వినియోగాన్ని ప్రకటించింది.

# చట్టాలున్నది మొగుళ్లను బెదిరించడానికి కాదు..!

### సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
### -మనస్పర్ధలతో వేర్వేరుగా ఉంటోన్న పుణే దంపతులు.
### -విడాకులు మంజూరు చేసిన కుటుంబ న్యాయస్థానం.
### -భరణం కింద రూ.500 కోట్లు డిమాండ్ చేసిన భార్య.



న్యూఢిల్లీ, డిసెంబర్ 20 ప్రజావినికిడి:
వివాహ వ్యవస్థను హిందువులు పవిత్రమైనదిగా, కుటుంబానికి బలమైన పునాదిగా భావిస్తారని సుప్రీంకోర్టు పేర్కొంది. అది వ్యాపార సాధనం కాదని తెలిపింది. మహిళల సంక్షేమం కోసమే ప్రభుత్వాలు కఠినమైన చట్ట నిబంధనలను రూపొందించాయని వ్యాఖ్యానించింది. అంతే కానీ భర్తలను వేధించి, బెదిరించి, శిక్షించి, ఆస్తిని దండుకోవడానికి కాదని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం గురువారం స్పష్టం చేసింది. భార్యను క్రూరంగా హింసించారని, వేధింపులకు గురిచేశారని, అత్యాచారం చేశారనే ఆరోపణలన్నింటినీ ప్యాకేజీగా కూర్చి నేర శిక్షాస్మృతిలోని సెక్షన్ల ప్రకారం భర్త, అతడి కుటుంబ సభ్యులపై కేసులు పెడుతున్నారని ధర్మానం పేర్కొంది. తీవ్ర మనస్పర్థలతో విడివిడిగా నివసిస్తున్న దంపతుల వైవాహిక బంధాన్ని రద్దు చేస్తూ ధర్మాసనం పలు వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో భార్యకు శాశ్వత భరణం కింద రూ.12 కోట్లను నెలలోగా చెల్లించాలని భర్తను ఆదేశించింది. అతడిపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేసింది. భార్య తరపున గట్టిగా బేరసారాలు చేసేందుకు భర్త, అతని కుటుంబ సభ్యులపై తీవ్రమైన నేరారోపణలు చేయటం కూడా పరిపాటిగా మారిందని ధర్మాసనం ఆక్షేపించింది. ఈ డిమాండ్లలో అత్యధికంగా ఆర్థికపరమైనవే ఉంటున్నాయని ధర్మాసనం తెలిపింది. గృహ హింస ఫిర్యాదులతో రంగంలోకి దిగే పోలీసులు కూడా భర్త తరఫు బంధువుల్లో వృద్ధులను, అనారోగ్యంతో ఉన్నవారిని కూడా అరెస్టు చేసి బెయిల్ రాకుండా చేస్తున్నారని, ఈ ఘటనలన్నీ గొలుసుకట్టు మాదిరిగా ఉంటాయని పేర్కొంది. తన భర్తకు రూ.5 వేల కోట్ల ఆస్తులున్నాయని, అతడి తొలి భార్యకు రూ.500 కోట్లను భరణంగా ఇచ్చారు కనుక తనకూ అదే స్థాయిలో చెల్లించాలన్న పిటిషనర్ వాదనలను ధర్మాసనం తోసిపుచ్చింది. కుటుంబ కోర్టు నిర్ణయించిన రూ.12 కోట్ల భరణాన్ని ఖరారు చేసింది. విడాకులు తీసుకున్న తర్వాత మాజీ భర్తకు వ్యాపారంలో నష్టాలు వచ్చి దివాలా తీస్తే మాజీ భార్య వచ్చి ఆ కష్టాల్లో ఏమైనా భాగం పంచుకుంటుందా? అని ధర్మాసనం ప్రశ్నించింది.

# డిసెంబర్ 21న పగలు కేవలం 8 గంటలే..

### రాత్రి 16 గంటలు




న్యూఢిల్లీ, డిసెంబర్ 20 ప్రజావినికిడి:
శీతాకాలం పగటి కాలం చాలా తక్కువ, రాత్రిసమయం ఎక్కువ ఉంటాయని అంటుంటారు. అయితే డిసెంబర్ 21 రాత్రిపూట సుదీర్ఘమైన రాత్రి కాలం సంభవిస్తుంది. ఆరోజు ఏకంగా 16 గంటల పాటు రాత్రి సమయం ఉండే వింతను మనం చూడబోతున్నాం. పగటివేళ కేవలం 8 గంటలే ఉంటుంది. ఇలా జరగడాన్ని శీతాకాలపు అయనాంతం ( వింటర్ సొలెస్టైస్ )అని అంటారు. శీతాకాలపు అయనాంతం ఏర్పడే రోజున సూర్యుని నుండి భూమికి దూరం ఎక్కువగా ఉంటుంది. అలాగే చంద్రకాంతి భూమిపై ఎక్కువ కాలం ఉంటుంది. శీతాకాలపు అయనాంతం ఏర్పడిన రోజున భూమి దాని ధ్రువం వద్ద 23.4 డిగ్రీల వంపులో ఉంటుంది. ఈ సహజ మార్పు కారణంగా డిసెంబర్ 21న ఈఏడాదిలో అత్యంత తక్కువ పగలు, సుదీర్ఘమైన రాత్రి ఏర్పడుతుంది. భూమి దాని అక్షం మీద తిరిగే సమయంలో దక్షిణ అర్ధ గోళంలో భూమి నుండి సూర్యుడి దూరం గరిష్ఠంగా ఉన్న రోజున అయనాంతం వస్తుంది.ఇది శీతాకాలంలో ఏర్పడుతున్నందున దీనిని శీతాకాలపు అయనాంతం అని అంటారు. శీతాకాలపు అయనాంతం ఏర్పడే తేదీ ప్రతియేటా మారుతుంటుంది. అయితే అది డిసెంబర్ 2023 తేదీల మధ్యనే వస్తుంటుంది. డిసెంబర్ 21న భూమికి సూర్యునికి మధ్య గరిష్ఠ దూరం ఉండటం వల్ల సూర్య కిరణాలు ఆలస్యంగా భూమిని చేరుతాయి. ఈ కారణంగా ఉష్ణోగ్రతలో స్వల్ప తగ్గుదల కూడా కనిపిస్తుంది. వివిధ దేశాల్లో శీతాకాలపు అయనాంతం (వింటర్ సోల్‌స్టస్) రోజున ఉత్సవాలు జరుపుకుంటారు. చైనాతోపాటు ఇతర తూర్పు ఆసియా దేశాల్లో , బౌద్ధమతం లోని యిన్, యాంగ్ శాఖకు చెందిన ప్రజలు శీతాకాలపు అయనాంతం ఐక్యత,శ్రేయస్సును అందించే రోజుగా భావిస్తారు. ఉత్తర భారతంలో శ్రీకృష్ణునికి నైవేద్యం సమర్పించి గీతా పారాయణం చేస్తారు. రాజస్థాన్ లోని కొన్ని ప్రాంతాల్లో పుష్యమాస పండగను జరుపుకుంటారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# దేశంలోనే అతి పెద్దదైన రామ్ చరణ్ కటౌట్...

### ఈ నెల 29న ఆవిష్కరణ...

### విజయవాడలో రామ్ చరణ్ భారీ కటౌట్ ఆవిష్కరణకు రంగం సిద్ధం




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన గేమ్ చేంజర్ జనవరి 10న ప్రేక్షకుల ముందుకు వస్తున్న తరుణంలో, మేనియా మొదలైంది. గేర్ మార్చిన చిత్రబృందం ప్రమోషన్స్ ను పీక్స్ కు తీసుకెళ్లేందుకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను ఉపయోగించుకుంటోంది. ఈ క్రమంలో, డిసెంబరు 29న భారతదేశంలోనే అతి పెద్దదైన రామ్ చరణ్ కటౌట్ ను ఆవిష్కరించనున్నారు. ఇది ఎక్కడో కాదు... విజయవాడ బృందావన్ కాలనీలో వజ్రా గ్రౌండ్స్ ఇందుకు వేదికగా నిలుస్తోంది. సాయంత్రం 4 గంటల నుంచి ఈ కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు గేమ్ చేంజర్ మేకర్స్ అనౌన్స్ చేశారు. రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా సౌతిండియా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న గేమ్ చేంజర్ చిత్రం ప్రారంభం నుంచి ఓ రేంజ్ లో బజ్ క్రియేట్ చేసింది. తమన్ సంగీతంలో వచ్చిన ఈ సినిమా పాటలు ఆడియన్స్ ను ఉర్రూతలూగిస్తున్నాయి. దానికి తోడు టీజర్ తో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఎక్స్ పెక్టేషన్స్ కు ఏమాత్రం తగ్గకుండా తమ చిత్రం ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. శంకర్ ట్రాక్ రికార్డు చూస్తే...గేమ్ చేంజర్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ ఖాయమన్న టాక్ వినిపిస్తోంది.

# పూజా హెగ్దే పాంచ్ పటాకా.. దెబ్బ అదుర్స్



బుట్ట బొమ్మ పూజా హెగ్దే టాలీవుడ్ నుంచి పెద్దగా అవకాశాలు అందుకోవట్లేదు. రాధే శ్యాం ముందు వరకు స్టార్ సినిమా అంటే పూజా పేరు వినిపించేది కానీ ఇప్పుడు ఆమెను ఎవరు పట్టించుకోవట్లేదు. పూజా హెగ్దే ని తెలుగు పరిశ్రమ పూర్తిగా దూరం పెట్టింది. దీని వెనక కారణాలు ఏంటన్నది మాత్రం తెలియదు. ఐతే టాలీవుడ్ లో ఛాన్సులు లేకపోయినా బాలీవుడ్ లో సినిమాలు చేస్తుంది పూజా హెగ్దే. ప్రస్తుతం అక్కడ షాయిద్ కపూర్ తో దేవా సినిమా చేస్తుంది అమ్మడు. ఈ సినిమా పూర్తి కాకుండానే వరుణ్ ధావన్ సినిమాలో సెలెక్ట్ అయినట్టు తెలుస్తుంది. బాలీవుడ్ తో పాటు కోలీవుడ్ నుంచి కూడా పూజా హెగ్దేకి ఆఫర్లు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే సూర్య 44 సినిమాలో నటిస్తున్న పూజా బేబ్ ఆ సినిమా సెట్స్ మీద ఉండగానే దళపతి విజయ్ చివరి సినిమాలో ఛాన్స్ అందుకుంది. విజయ్ తో ఆల్రెడీ బీస్ట్ సినిమా చేసిన పూజా హెగ్దే మరో లక్కీ ఛాన్స్ అందుకుంది. ఇక ఈ సినిమాతో పాటు లేటెస్ట్ గా లారెన్స్ చేస్తున్న కాంచనా సీరీస్ లో కూడా పూజా హెగ్దే ఫైనల్ అయినట్టు తెలుస్తుంది. పూజా కి తమిళ పరిశ్రమ నుంచి వస్తున్న ఈ ఆఫర్లు కచ్చితంగా ఆమె కెరీర్ ని మళ్లీ సెట్ రైట్ చేసుకునేలా చేస్తుందని చెప్పొచ్చు. మొన్నటిదాకా చేతిలో ఒక్క సినిమా కూడా లేదని పూజా గురించి మాట్లాడిన వారంతా కూడా ఇప్పుడు అమ్మడు చేస్తున్న ఐదు సినిమాల గురించి చెప్పుకుంటున్నారు. పాంచ్ పటాకాతో పూజా మళ్లీ తన కెరీర్ లో జోష్ నింపుకుంది. పూజా హెగ్దే ఫ్యాన్స్ కి ఈ సినిమాలు తప్పకుండా సూపర్ ఎంటర్టైన్మెంట్ అందిస్తాయని చెప్పొచ్చు. తెలుగులో కెరీర్ ముగిసింది అనుకునేలోగా కాస్త డల్ అయిన అమ్మడు తమిళ్, హిందీ పరిశ్రమల నుంచి వస్తున్న ఆఫర్లతో ఖుషి అవుతుంది. ఈ సినిమాల విషయంలో పూజా హెగ్దే చాలా కాన్ఫిడెంట్ గా ఉందని అర్థమవుతుంది. ఇక ఈ సినిమాల్లో ఏ ఒక్కటి హిట్ అయినా మళ్లీ టాప్ లీగ్ లో పూజా హెగ్దే కొనసాగే ఛాన్స్ ఉంటుంది. తన పని అయిపోయింది అనుకున్న వారందరికీ సమాధానం చెబుతూ పూజా హెగ్దే ఈ సినిమాలతో మరోసారి తన సత్తా చాటబోతుందని చెప్పొచ్చు.



# ప్రైవేసీ ఇవ్వండి : విజయ్‌దేవరకొండ

రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ గురించి ఎప్పుడు ఏదో ఒక వార్త ట్రెండ్ అవుతూనే ఉంటుంది. ప్రస్తుతం విజయ్ డేటింగ్ లైఫ్ గురించి అనేక వార్తలు ప్రచారమవుతున్న నేపథ్యంలో ఆయన మరోసారి క్యారిటీ ఇచ్చాడు. తన పర్సనల్ విషయాలు గురించి వెల్లడించేందుకు సరైన టైమ్ చూసుకొనే వాస్తవాలు మాట్లాడుతా అన్నారు. ఇంకా ఏం చెప్పారంటే.. రీసెంట్‌గా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... “నేను ప్రజల ముందున్న వ్యక్తినే. నాకు సంబంధించిన విషయాలు అందరికి తెలుసుకోవాలనే ఆసక్తి సహజమే. కానీ, నా జీవితంలో ఓ ప్రత్యేక సమయం వచ్చినప్పుడు మాత్రమే వాటిని పంచుకుంటాను పబ్లిక్ ఫిగర్‌గా ఉండటం వల్ల చాలా వార్తలు వస్తాయి. వాటిని నేను సాధారణంగానే స్వీకరిస్తాను. అవి నా దృష్టిలో కేవలం వార్తలుగానే ఉంటాయి. అపారమైన ప్రేమ ఉంటే, దాని వెంట బాధ కూడా తప్పదు. ప్రేమించడం అంటే బాధను కూడా పంచుకోవడం. తగిన సందర్భంలో, సరైన కారణంతోనే విషయాలను పంచుకుంటా” అని ఆయన క్లారిటీ ఇచ్చేశాడు. ప్రస్తుతం విజయ్.. డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి, రవి కిరణ్ కోలా, రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ మూడు సినిమాలు చేయనున్నాడు. ఇక 14 కథ విషయానికొస్తే.. రాయలసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కనుంది. ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన కాన్సెప్ట్ పోస్టర్ ఆసక్తి కలిగిస్తోంది. బీటలు వారిన పంట పొలాల్లో రాతిపై చెక్కిన వీరుడి విగ్రహం ఉంది. దాని మీద ‘ది లెజెండ్ ఆఫ్ ది కర్స్డ్ ల్యాండ్’ అని రాసి ఉంది. ఆయన జీవిత కాలం 1854 నుంచి 1878గా పేర్కొన్నారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1978 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నారు.

# ‘ముఫాసా’ ది లయన్ కింగ్’ సరికొత్త రికార్డు



సోషల్ మీడియా ట్రెండ్స్‌లో మహేష్ బాబు ఫ్యాన్స్ అందరి హీరోల అభిమానుల కంటే ముందుంటారు. అలాగే టికెట్స్ బుకింగ్స్, కలెక్షన్స్ విషయంలోను కొత్త హిస్టరీలను ఎప్పటికప్పుడు కొత్తగా సృష్టిస్తూనే ఉంటారు. ప్రస్తుతం మహేష్ సినిమా ఏది రిలీజ్ లేకపోయినప్పటికీ బాబు ఫ్యాన్స్ సరికొత్త రికార్డ్ సృష్టించారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ప్రముఖ హాలీవుడ్ నిర్మాణసంస్థ డిస్నీ తెరకెక్కించిన ‘ముఫాసా’ ది లయన్ కింగ్’ నేడు ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయ్యింది. ఇంగ్లీష్ వెర్షన్ కి ఆరోన్ స్టోన్, కెల్విన్ హ్యారిసన్ జూనియర్ తదితరులువాయిస్ అందించగా హిందీలో షారుఖ్ ఖాన్ తన గాత్రాన్ని అందించారు. ఇక తెలుగులో మహేష్ బాబు, సత్యదేవ్, బ్రహ్మానందం, అలీ తదితరులు వాయిస్ అందించిన విషయం తెలిసిందే. అయితే హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సుదర్శన్ థియేటర్ లో ఈ మూవీ ఉదయం 8 గంటల షో హౌస్ ఫుల్ అయ్యింది. అయితే ఈ సినిమాకి ఇండియాలోని అన్ని థియేటర్ల కన్న ముందే ఫుల్ కావడం విశేషం. ఇది కంప్లీట్‌గా మహేష్ బాబు ఫ్యాన్స్ డామినేషన్. కేవలం వాయిస్‌కే కటౌట్లు పెట్టి, హౌస్ ఫుల్స్‌తో రికార్డులు నెలకొల్పుతున్న మ్యాడ్‌నెస్ ఆయన అభిమానులకు మాత్రమే సొంతం. మరోవైపు మహేష్, రాజమౌళి సినిమా జనవరి ద్వితీయార్థంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి షూటింగ్ మొదలుపెడతారు. ఇప్పటికే ఏర్పాటు జరుగుతున్నాయి. అయితే రాజమౌళి స్క్రిప్ట్ విషయంలో ఇంకాస్త సమయం తీసుకోబోతున్నారని, ఏప్రిల్ వరకూ షూటింగ్ మొదలు కాదని అనుకున్నారు. అయితే జనవరిలోనే ఈ సినిమా ప్రారంభానికి శ్రీకారం చుట్టడం అభిమానులకు కాస్త ఆశ్చర్యంగా ఉంది.




# సూపర్ స్టైలిష్‌గా సోహైల్‌ఖాన్

### ఎన్‌కెఆర్ 21లో పాత్ర ఏంటోమరీ..?

బింబిసార తర్వాత నందమూరి కల్యాణ్‌రామ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్21. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్నాడు. మేకర్స్ ఇప్పటికే 21 అనౌన్స్ మెంట్ పోస్టర్ లాంచ్ చేశారని తెలిసిందే. ఇందులో పిడికిలి బిగించి ఉన్న కల్యాణ్ రామ్ చేతిపై రక్తపు మరకలు చూడొచ్చు. ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ సోహైల్‌ఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. తాజాగా మేకర్స్ సోహైల్‌ఖాన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ చిత్రంతో సోహైల్ ఖాన్ టాలీవుడ్‌కు పరిచయమవుతున్నాడు. సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తుండగా.. ఇంతకీ ఎలాంటి పాత్రలో కనిపిస్తాడనేది సస్పెన్స్ నెలకొంది. ఈ మూవీలో సయీ మంజ్రేకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా నటిస్తుండగా.. శ్రీకాంత్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో అశోక్ వర్ధన్ ముప్ప, సునిల్ బలుసు, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో వస్తోన్న రెండో సినిమా ఇది. ఈ చిత్రంలో క్లైమాక్స్ ఎపిసోడ్ కోసం మేకర్స్ ఏకంగా రూ.8 కోట్లు ఖర్చు పెట్టారని ఇన్‌సైడ్ టాక్. బ్రహ్మ కడలి టీం వేసిన సెట్ డిజైన్‌లో ఫైట్ మాస్టర్ రామకృష్ణ నేతృత్వంలో కల్యాణ్ రామ్‌తోపాటు సుమారు 1000 మంది ఆర్టిస్టులపై వచ్చే ఈ క్లైమాక్స్ ఎపిసోడ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సాగనుందట.

# ‘భూత్ బంగ్లా’ లో టబు.. అసలేం జరుగుతోంది?

జాతీయ ఉత్తమ నటి టబు ఇటీవలే ‘క్రూ’ సినిమాలో కరీనా, కృతి సనోన్ తో పోటీపడి మరీ నటించింది. ఈ సినిమా తర్వాతా పలు క్రేజీ చిత్రాలకు టబు సంతకాలు చేసిందని సమాచారం. ఇదే వరుసలో ప్రియదర్శన్ – అక్షయ్ కుమార్ క్రేజీ కాంబినేషన్‌తో కలిసి ‘భూత్ బంగ్లా’ అనే చిత్రానికి సంతకం చేసిందని సమాచారం. ఇది హారర్ కామెడీ ఫ్రాంచైజీ. ఇందులో ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సినిమా చేయాలని ప్రియదర్శన్ బృందం ప్లాన్ చేస్తున్నట్టు తెలిసింది. ఇక ఈ ఫ్రాంచైజీతో ఏక్తా కపూర్ లాంటి బోల్డ్ మహిళా నిర్మాత చేరడం మరింత ఆసక్తిని పెంచుతోంది. అక్షయ్ – ప్రియదర్శన్ 13 సంవత్సరాల తర్వాత ఒక హార్రర్ కామెడీ కోసం తిరిగి కలుస్తుండడం కూడా ఆసక్తిని కలిగిస్తోంది. ఈ కామెడీ చిత్రంలో పరేష్ రావల్, రాజ్‌పాల్ యాదవ్, అస్రానీ తదితరులు నటిస్తున్నారు. అక్షయ్ కుమార్ సరసన యువకథానాయిక వామికా గబ్బి నటించనుంది. 2000లో హేరా ఫేరిలో చివరిగా కలిసి నటించిన తర్వాత టబు– అక్షయ్ కుమార్ ఇంత కాలానికి తిరిగి కలుస్తుండటం అభిమానుల్లోను ఉత్సాహం పెంచుతోంది. హారర్ కామెడీ స్క్రిప్టులో తన పాత్ర బాగా నచ్చడంతో టబు ఈ చిత్రానికి ఓకే చెప్పారట. ప్రియదర్శన్ సృష్టించబోయే క్రేజీ ప్రపంచంలోకి అడుగు పెట్టడానికి టబు చాలా ఉత్సాహంగా వేచి చూస్తోందని సమాచారం. భూత్ బంగ్లా కాస్టింగ్ రోజురోజుకు పెద్దదవుతుంటే అది మరింత ఉత్కంఠను పెంచుతోంది ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. ఏప్రిల్ 2025 నాటికి పూర్తి చేసి 2026 ఏప్రిల్ లో సినిమాని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు ఈ చిత్రం జానర్ కారణంగా భారీగా విజువల్ ఎఫెక్ట్స్ అవసరమని కూడా మేకర్స్ చెబుతున్నారు. హారర్ కామెడీ జానర్‌లో కొత్త సినిమాటిక్ అనుభూతిని సృష్టించడానికి ప్రియదర్శన్ తనవంతు ప్రయత్నిస్తున్నారు. ఏక్తా కపూర్, అక్షయ్ కుమార్ , ప్రియదర్శన్ భూత్ బంగ్లాను ఒక విభిన్నమైన హార్రర్ కామెడీ ఫ్రాంచైజీగా మార్చే ప్రణాళికలపై సీరియస్ గా చర్చిస్తున్నారని కూడా పింక్ విల్లా తన కథనంలో పేర్కొంది. భూత్ బంగ్లా ఫ్రాంచైజీని మునుముందు అక్షయ్ కుమార్‌తో మాత్రమే ముందుకు తీసుకెళతారని తెలుస్తోంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613